శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# తిరుమలలో వేమిరెడ్డి దంపతులు



**కోవూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని గురువారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు ప్రశాంతి రెడ్డి దంపతులు తెల్లవారుజామున దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని సత్కరించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

# పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన మంత్రి ఆనం




**నెల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో మొన్న పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల ఫలితాలు చూస్తే, ప్రజలు జగన్ ను ఎలా అడ్డుకట్ట వేశారో అర్థం అవుతుంది. ప్రతిపక్షం హోదా లేని నాయకుడు జగన్. భారత రాజ్యాంగం యొక్క విలువ, విశ్వసనీయత గడిచిన ఎన్నికల్లో ఏంటో కూటమి ప్రభుత్వంకు వచ్చిన రిజల్ట్ చూస్తే తెలుస్తుంది. జగన్ ఇష్టారాజ్యంగా మాట్లాడటం చూస్తే ఆయన మానసిక స్థితి పై బాధ వేస్తుంది. పట్టుమని 11 సీట్లు ఇచ్చిన జగన్ అండ్ కో టీం లో మార్పు లేదు. వాక్ స్వాతంత్రం ఉంది అని ఎలా బడితే అలా మాట్లాడితే సహించేది లేదు. ఎన్నికల కమీషన్ దగ్గర నుండి చిన్న స్థాయి పోలింగ్ అధికారిణి కూడా నిన్న దుమ్మెత్తి పోసిన జగన్. .నేడు రిజల్ట్ చూస్తే ఆ బాధ ఇంకా ఎక్కువ ఉంది. జగన్ ముఖ్యమంత్రిపై వాడిన పదజాలం సభ్య సమాజం సహించదు. రాజకీయాలలతో పదవి, వయసు గెలుపు ఓటమితో పోల్చడం అనేది రాజ్యాంగంలోనే లేదు. ప్రజలు సుపరిపాలన కోరిన అన్ని రోజులు పరిపాలన దక్షిత కలిగిన నాయకులు సేవ చేస్తూనే ఉంటారు. ఒంటిమిట్ట, పులి వెందుల జరిగిన ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమి మార్చవు. కానీ ప్రజాస్వామ్యం విలువలు కాపాడుకునే ఎన్నికలు గతంలో మీరు ఓటర్లను పోలింగ్ స్టేషన్‌లకు కూడా రానీయకుండా ఎన్నికలు జరిపిన తిరు సిగ్గుచేటు.

**జగన్ ప్రెస్టేషన్‌లో ఉన్నాడు : నిరాశలో మునిగిపోయాడు**

గెలుపు ఓటములు ప్రజాస్వామ్యంలో సర్వసాధారణం. చిన్న పెద్ద కూడా తెలియకుండా నీ తండ్రి సామానులు, అలాంటి వ్యక్తిని పట్టుకొని నోటికొచ్చినట్లు, కృష్ణ, రామ అనే పేరు కూడా పలకడం నీకు ఇష్టం లేదు. ఆ పేర్లు పలకడం కూడా ఇష్టపడని కుటుంబం మీది. పులి వెందులలో ఒక మహిళ, నీకు నీ పార్టీకి డిపాసిట్‌లు కూడా గల్లంతు అయ్యేలా చేసింది. ఏమి ఎన్నికలు నీ కనసున్నల్లో జరగాలని కోరుకుంటున్నావా. గతంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపేఈ ఎన్నికలు ఎలా జరిగాయో గుర్తు తెచ్చుకో. నామినేషనల్ కూడా వేయకుండా చేసి అబ్యర్ధులను కిడ్నాప్ చేసిన ఘనత మీది.11 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అంటే ప్రజాస్వామ్యంకు మా ప్రభుత్వం ఎంత విలువ ఇస్తుందో తెలుసుకోండి. మాట మర్యాదలో తేడా వస్తే.. జగన్ అయినా ఒకటే, అవినాష్ రెడ్డి అయినా ఒకటే. జాగ్రత్త.

**జగన్ కుసంస్కారుడు**

రాజకీయం ఎలా చేయాలో మాకు భాగా తెలుసు. జగన్‌రెడ్డి సుపరిపాలనలో గడపగడపకు వెళ్లే 1.20 లక్షల మంది ఇంటికి వెళ్లి గడప తట్టి అడిగాము. మా పాలన గురించి పార్టీలకు అతీతంగా మతాలకు అతీతంగా చివరికి నీకు ఓటు వేసిన వాళ్ళు కూడా మాకే మద్దతు తెలుపుతున్నారు.

**జగన్ మంచి మానసిక డాక్టర్ దగ్గరికి వెళ్లి చూపించుకోవాలి**

ప్రతి పక్షం హోదా కూడా లేని నువ్వా చంద్రబాబు గురించి మాట్లాడేది. ముఖ్యమంత్రి కంటే ఎక్కువ సెక్యూరిటీ నీకు ఇస్తున్నాము. నీకు సెక్యూరిటీ ఇచ్చే పోలీసులు పైనే ఏదో ఏదో మాట్లాడుతున్నావు. నిన్న జరిగిన ఎన్నికల్లో ఎన్ని దుర్మార్గాలు చూశారో పులివెందుల ప్రజలు.. జగన్ అరాచకాలు చూసి టీడీపీ అభ్యర్థి ని గెలిపించారు.

**నువ్వు ఎలానో అసెంబ్లీకి రావు, వాళ్ళని పంపవు ఎందుకు ఆ మాత్రందానికి పదవులు, రాజీనామా చేయించు మేము గెలుస్తాం. అభివృద్ధి చేస్తాం**

సూపర్ సిక్స్ పథకాలు గడపగడపకి అందిస్తున్నాము. షర్మిలను అడ్డుపెట్టుకుని రాజకీయంగా ఎదిగి ఆమెను పక్కకు నెట్టిన ఘనుడివి నువ్వు. తల్లిని, చెల్లిని మర్యాద ఇవ్వడం చేత కానీ వాడిని నువ్వు. ఒంటిమిట్ట ఓడిపోతే ఒంటరిగా మిగిలిపోతానని ఆందోళన జగన్‌లో కనపడుతోంది. మాజీ ముఖ్యమంత్రి హోదా మరిచి ఒళ్లు తెలియకుండా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతున్నారు. బహిరంగ సభలు, మీడియా సమావేశాల్లోనూ నీచమైన భాషతోనే వ్యాఖ్యలు చేయటం చూస్తుంటే పార్టీపై పట్టు కోల్పోయినట్లుగా ఉంది. అర్థం లేని ఆరోపణలు పసలేని వాదనలు, పాయింట్ లేని లాజిక్కులతో గందరగోళంలో మాటలు వింటుంటే మతిస్థిమితం లేదనిపిస్తోందన్నారు. పులి వెందుల, ఒంటిమిట్టలో గెలిచినా అభ్యర్ధులకు హార్ధిక శుఆకాంక్షలు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మరలా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాము. జగన్‌ను ఏదైనా విజ్ఞప్తి చేయాలన్న. మాకు సిగ్గుచేటు అనిపిస్తుంది. అది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్న. వైఎస్ వివేకానంద రెడ్డ హత్య , జరిగే పరివాసాలను కడప ప్రజలు కళ్లారా చూశారు. ఆయన కూతురు పడే వేదన చూసి నేడు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించారు.

# సాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహణ..

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు**




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 14, ప్రభాతవార్త** జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు, సాగునీటి సలహామండళ్ల సభ్యులు సమష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి సీఎం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ కాన్ఫరెన్సుకు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లాలోని సాగునీటి సలహామండలి సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సాగునీటి వ్యవస్థ సమర్థ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సాగునీటి సలహామండలి సభ్యులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు, చెక్‌డ్యామ్‌లు, చెరువుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. మరమ్మతు పనులను ముందుగానే గుర్తించి పూర్తిచేయాలన్నారు. జలాశయాల వద్ద మెయింటెనెన్స్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. సాగునీటి సలహామండలి సభ్యులందరూ సాగునీటి నిర్వహణలో కీలకంగా పనిచేయాలని, రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. సోమశిల, కండలేరు జలాశయాల నుంచి చివరి పంట వరకు సాగునీటిని అందించడం, భవిష్యత్‌లో సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా భూగర్భజలాలను పెంచడంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌వో హుస్సేన్ సాహెబ్, సోమశిల, పెన్నా, కనుపూరు ప్రాజెక్టు కమిటీల చైర్మన్లు వేలూరు కేశవచౌదరి, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, చిన మస్తానయ్య, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగప్రాజెక్టు ఎస్ఈలు దేశ్‌నాయక్, వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు కమిటీల వైస్‌చైర్మన్లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఆగస్టు 14, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 30871 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో43.776 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 340, పెన్నా డెల్టాకు 1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 95.021 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# పంద్రాగస్టు పండుగ కు సర్వం సిద్ధం



**- ముస్తాబైన పోలీస్ పరేడ్ మైదానం .. - విద్యుత్ దీప కాంతులతో మెరిసిపోతున్న కలెక్టరేట్**
**- ప్రభుత్వ కార్యాలయాలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి నారాయణ**



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 14, ప్రభాతవార్త** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అలాగే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అద్దం పడుతూ శకటాలను ప్రదర్శించనున్నారు. విశిష్ట సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి నారాయణ చేతుల మీదుగా పురస్కారాలు అందించనున్నారు. వీఐపీలు, అవార్డు గ్రహీతలు, మీడియా, విద్యార్థులు కూర్చునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తదుపరి విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కలెక్టరేట్‌తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లు ఎప్పటికప్పుడు జాయింట్ కలెక్టర్ కార్తీక్ పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖల అధికారులు అన్ని ముందస్తు చర్యలు చేపట్టారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తాగునీరు, శానిటేషన్, మరుగుదొడ్లు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఏ ఒక్కరికి కూడా ఇబ్బందులు లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# యువత దేశాభివృద్ధికి పునాది

**- కోవూరులో కొలువుల జాతర విజయవంతం**







**కోవూరు , ఆగస్టు 14 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామీణ యువతకు ఉపాధి కల్పనలో పెద్ద పీట వేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం నేతాజీనగర్‌లోని వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు డివిజన్ పరిధిలోని యువత నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా ఇటువంటి జాబ్ మేళాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ఈ యువత యొక్క ప్రతిభను పారిశ్రామిక సంస్థలకు పరిచయం చేసేందుకు ఇటువంటి జాబ్ మేళాలు మరింతగా దోహదపడతాయన్నారు. ఇటువంటి జాబ్ మేళాలో పాల్గొనడం వలన కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా కెరియర్ గైడెన్స్ ఇంటర్నల్ షిప్, లాంటి అదనపు అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూ సందర్భంగా అడిగే ప్రశ్నలకు యువత నేర్పు, ఓర్పులతో సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. రానున్న రోజుల్లో టెక్నాలజీ, పరిశ్రమ సేవా రంగాల్లో యువతకు ఎన్నో అవకాశాలు వస్తున్నాయని, వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువతలోని సామర్థ్యాన్ని పరిశీలించి వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారికి అవకాశాలను కల్పించాలని కంపెనీ ప్రతినిధులకు తెలియజేస్తున్నా మన్నారు. ఇంకా ఈ జాబ్ మేళాలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారి అబ్దుల్ కమ్యూం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ ప్రసాద్, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, తహసీల్దార్ సుబ్బయ్యలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, శ్రీనివాస నాయుడు, శ్రీనివాసులు, రమేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా వున్నారు

**ప్రతి ఎకరాకు సాగునీరు అందించాం**
**రైతులు పండించిన ప్రతి వడ్ల గింజకు గిట్టుబాటు కల్పించాం**
**రైతు సంతోషంగా వుంటేనే రాష్టం సుభిక్షంగా వుంటుంది**
**వ్యవసాయ రంగానికి 42 వేల 340 కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే**
**చంద్రబాబు సుపరిపాలనకు సంఘీభావంగా రైతుల ట్రాక్టర్ల ర్యాలిలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**కోవూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలుపుతూ కోవూరు నియోజకవర్గ రైతులు చేపట్టిన ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ, వరికి గిట్టుబాటు ధర తదితర ప్రభుత్వ రైతు సంక్షేమ విధానాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వందలాదిగా రైతులు తరలివచ్చి కొడవలూరు నుంచి రాజుపాలెం వరకు భారీ ట్రాక్టర్ల ర్యాలీ చేపట్టారు. రైతులు చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గతంలో అస్తవ్యస్తమైన సాగునీటి కాలువల వల్ల ఆయకట్టు చివరి భూములకు నీటిపారుదల కష్టతరంగా మారిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక సాగునీటి కాలువలు బాగా లేవని రైతుల నుంచి ఫిర్యాదు రాగానే ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకుంటే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగు కాలువల్లో పూడిక తీసి రైతులను ఆదుకున్నామన్నారు. గతంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు దక్కడమే గగనమైన పరిస్థితుల నుంచి రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనడమే కాకుండా 24 గంటల్లో రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్నికల ముందు చేసిన అన్నదాత సుఖీభవ హామీ అమలుతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు నాయుడు ముందుచూపు కారణంగా రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలన్ని జలకళతో కళ కళ లాడుతున్నాయన్నారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలియజేస్తూ వ్యవసాయాన్ని చంద్రబాబునాయుడు లాభసాటి గా మార్చారన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సాగునీటి సంఘాలను పునరుద్ధరించే పునరుద్ధరించడంతో పాటు రైతులకు సబ్సిడీ ధరపై ప్రేయర్లు, స్పింక్లర్లు డ్రోన్లు అందిస్తూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ లోని దాదాపు అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకుంటున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య నిర్మూలించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని కోవూరులో ఈరోజు

రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా బడ్జెట్లో 42 వేల 340 కోట్ల రూపాయలు కేటాయించి తాను రైతు పక్షపాతినని చంద్రబాబు చాటుకున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, విడవలూరు టిడిపి అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, బుచ్చి అర్బన్, రూరల్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్ లతో పాటు స్థానిక టిడిపి నాయకులు, క్లస్టర్ మరియు యూనిట్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# కడప జిల్లా సానిక ఎన్నికలఫలితాలపై స్పందించిన పురపాలక పట్టణాభివృద్ధిశాఖామంత్రి

## డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త -వైద్యం** పులివెందులలో అభివృద్ధి, సంక్షేమం గెలిచింది ఓటర్లు వైసీపీ కి వ్యతిరేకంగా ఉన్నారని తెలిసి ప్రణాళిక ప్రకారం అడ్డుకోవాలని చూశారు 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు ఈ ఫలితాలతో జగన్ కు కనువిప్పు కలగాలి జగన్ అరాచకానికి, అహంకారానికి ప్రజలు ఇచ్చిన తీర్పు వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదంటే ఆ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలి

## దర్గా డిజిటల్ మ్యాపింగ్‌కు సర్వే



**అనుమసముద్రంపేట, ఆగస్టు14,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఏఎస్‌పేటలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీహజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబేరసూల్ స్వామివారి దర్గా ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధికి రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఛైర్మెన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, అందులో భాగంగా డిజిటల్ మ్యాపింగ్‌కొరకు ఛైర్మెన్ ఆదేశించడంతో దర్గా ప్రాంతాన్ని గురువారం మండల సర్వేయర్లతో సర్వే పనులను ప్రారంభించినట్లు దర్గా ఇఒ షేక్ మోహ్మద్ హుస్సేన్ తెలిపారు. యావత్ భారతదేశంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ దర్గాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ఛైర్మెన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని త్వరలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారన్నారు. సర్వే అనంతరం పూర్తి హద్దుల నివేదికను ఛైర్మెన్‌కు అందజేయనున్నట్లు ఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అజీద్, అసిస్టెంట్ సర్వేయర్ ముజీర్, దర్గా సిబ్బంది , సర్వే సిబ్బంది , స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగస్టు 14, ప్రభాతవార్త** రైతులు ఎప్పుడెప్పుడూ అని ఎదురు చూస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రంగం సిద్ధమైంది. నేడు ఆగస్టు 15వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమం ప్రారంభిస్తారని నెల్లూరు ఆర్డీఓ ఎన్ఎస్ అనూష వెల్లడించారు. నెల్లూరులోని ఆర్డీఓ కార్యాలయంలో వార్త ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ అర్హత గల రైతులందరికి పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లాలో కూడా స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు కలెక్టర్ ఓ. ఆనంద్ చేతుల మీదుగా రైతులకు పాస్ పుస్తకాలు అందజేస్తారని తెలియజేశారు. నేడు 200 మందికి ఈ కార్యక్రమంలో పాస్ పుస్తకాలు అందిస్తారని చెప్పారు. అదే విధంగా గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి రైతుకు అందజేసే పట్టాదారు పాస్ పుస్తకాలపైన ఆయన ఫోటో ముద్రించి ఇచ్చారని, అవన్నీ తొలగించి నేడు రైతు పేరు మీదనే, రైతు ఫోటోతో సహా ముద్రించి పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నూతనంగా రూపొందించిన పాస్ పుస్తకాలలో క్యూఆర్ కోడ్ ఉంటుందని, దాన్ని స్కాన్ చేస్తే రైతు వివరాలు తెలుస్తాయని చెప్పారు. రైతు పేరు,పొలం విస్తీర్ణం, ఆధార్ కార్డు నెంబరు, సెల్‌ఫోన్ నెంబర్‌తో సహాపట్టాదారు పాస్ పుస్తకంలో పొందుపరిచి అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఆగస్టు మాసం లోనే రైతులందరికి పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం పూర్తి అవుతుందని ఆమె తెలిపారు.

## అన్నదాత సుఖీభవ అర్హత కోసం ఆగష్టు 20వరకు గడువు

**- జిల్లా వ్యవసాయాధికారి వి.సత్యవాణి**



**నెల్లూరు అగ్రికల్చరల్, ఆగష్టు 14, ప్రభాతవార్త** అన్నదాత సుఖీభవ పథకం మొదటి విడతలో అర్హత ఉన్నప్పటికి లబ్ది పొందని రైతుల కోసం గ్రీవెన్స్ దాఖలు చేసుకునేందుకు ఆగష్టు 20 వరకు ప్రభుత్వం గడువువిధించిందని, అందుకు అనుగుణంగా రైతులు సమీప రైతు సేవా కేంద్రాల ద్వారా అర్హత నిర్ధారించే పత్రాలను సమర్పించి సరి చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి వి.సత్యవాణి తెలిపారు. రైతులు వారి ఆధార్ నెంబర్‌కు భూమి లింకు లేనివారు, పొరపాటుగా మరొక ఆధార్ లింక్ అయ్యి అన్నదాత సుఖీభవ నగదు అందనివారు, చనిపోయిన రైతుల వారసులు, మ్యుటేషన్, ఎమ్మార్వో కార్యాలయాన్ని సంప్రదించి సరి చేసుకోవాలని తెలిపారు. సిటిజన్ సర్వే వెబ్ ల్యాండ్ రికార్డు, బ్యాంకు ఎన్‌పీసీఐ లింకు అయిన వారు, అర్హత పొందుతారని వివరించారు. రైతులు త్వరితగతిన రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఎన్పీసీఐ లింకు వివరాలను తెలుసుకొని సరి చేసుకుంటే మొదటి విడత ఆర్థిక సహాయం రూ.5వేలు త్వరలో వారి ఖాతాలో జమ అవుతుందని తెలిపారు.

## జాతీయ జెండా ఆవిష్కరణకు సకాలంలో చేరుకోండి

**నెల్లూరు అగ్రికల్చరల్, ఆగష్టు 14, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు ఉదయం 8గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్ పి.సత్యవాణి ఒక ప్రకటనలో తెలిపారు.కార్యాలయ సిబ్బంది, అంతా సకాలంలో చేరుకోవాలని సూచించారు. దేశభక్తిని చాటుకోవాలని కోరారు.

## ప్రత ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేద్దాం

**- గుండెల్లో దేశభక్తి జ్వాలను రగిలిద్దాం బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్**



**నెల్లూరు, అగష్టు 14, ప్రభాతవార్త – వైద్యం** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా చిలకా ప్రవీణ్ కుమార్ తన నివాసంపై గర్వంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం దేశాన్ని ఐక్యత అనే బంగారు దారంతో కట్టిపడేస్తోంది. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయడం కేవలం ఒక ఆచారం కాదు, ఇది దేశభక్తి జ్వాలను ప్రతి హృదయంలో నింపే గొప్ప ప్రజా ఉద్యమం. మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగం వల్లే మనం ఈ స్వేచ్ఛన పొందాం. ఇప్పుడు మన 140 కోట్ల భారతీయులు, అభివృద్ధి చెందిన, శ్రేష్టమైన దేశంగా భారతాన్ని తీర్చిదిద్దే బాధ్యత మనపై ఉంది అని తెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా కోట్లాది ఇండ్లపై మువ్వన్నెల జెండా రెపరె పలాడనుంది.ఇది కేవలం జెండా ఎగురవేయడమేకాదు, మాతృదేశం పట్ల మన భక్తిని, గౌరవాన్ని సగ ర్వంగా చాటే అవకాశం. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.హర్‌ఘర్‌తిరంగా.కమ్‌లో నమోదు చేసుకుని, జెండాతో సెల్ఫీ తీసి పెట్టడం ద్వారా మనం సర్టిఫికేట్ కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చు అని వివరించారు. మన ఇంటి మీద గర్వంగారెపరెపలాడే జాతీయ పతాకం మన గుండెల్లో దేశప్రేమ ఎప్పటికి ఎగురుతూ ఉండాలని కోరుకుంటున్నాను. హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటి మీద జెండా, ప్రతి హృదయంలో దేశభక్తి అన్నారు.

## సామ్రాజ్యం ఉత్తరక్రియలకు హాజరైన బీద



**నెల్లూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త–వైద్యం** మాజీ శాసన మండలి సభ్యులు బూదాటి రాధయ్య సతీమణి సామ్రాజ్యం ఉత్తరక్రియలకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర.

## పరిశుభ్రంగా తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణం



జలదంకి,ఆగష్టు14,ప్రభాతవార్తః జలదంకి తహసీల్దార్ కార్యాలయం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు ముస్తాబయ్యింది.దీనిని పురస్కరించుకొని గురువారం కార్యాలయ ప్రాంగణంలో విఆర్ఎలు నడుం వంచారు. తహసీల్దార్ ప్రమీళ ఆదేశాలతో ఉదయం నుంచే చుట్టుప్రక్కలవున్న పిచ్చిమొక్కలు, చెత్తా చెదా రం, కార్యాలయం లోపలి భాగంలో పరిశుభ్రం చేశారు.మండలంలోని అన్ని పంచాయతీల విఆర్ఎలు తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.దీంతో ఆఫీసు అద్దంల తయారైంది.ఇకనుంచి కార్యాలయం ఇలా గేవుండేటట్లు చూసుకోవలసిన భాధ్యత అందరిపై వుందని కావున ఎప్పటికప్పుడు తగు విదంగ పరిశుభ్రతకై పాటుపడాలని తహసీల్దార్ స్పష్టంచేశారు.శుక్రవారం దేశ స్వాతంత్ర్య వేడుకల నేపద్యంలో ఘనంగా నిర్వహించాల్సి వుందని కావున సిబ్బంది ఉదయాన్నే తరలివచ్చి వేడుకలలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ త్రికోటేశ్వర విద్యాలయంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**చేజర్ల ఆగష్టు 14 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని ఆదూరు పల్లిలో శ్రీ త్రికోటేశ్వర విద్యాలయంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వి ద్యార్థిని విద్యార్థులు చిన్న కృష్ణులుగా,గోపికలుగా ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచారు. శ్రీకృష్ణ లీల నృ త్యాలతో అలరించారు. విద్యా ర్థులందరు కష్టపడి బాగా చదివి ఉన్నత స్దానం సాధించేందుకు కృషి చేయాలని అన్నారు.ముందస్తు కృష్ణాష్టమి వేడుకలలో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీ నరసారెడ్డి, డైరక్టర్ సుధకార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమానికి హాజరైన దామచర్ల, ఇంటూరి

**ఉలవపాడు, ఆగష్టు 14, ప్రభాతవార్త** కృష్ణాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు ఇంటూరి నాగేశ్వరరావుకు కృష్ణాపురం గ్రామస్తులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేద వర్గాలకు వరం



**వింజమూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త** పేద వర్గాల ఆర్థిక భరోసాకు వర ప్రసాదినిగా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పడుతుందని తెలుగుదేశం పార్టీ వింజమూరు మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 8 మండలాలకు సంబంధించిన 33 మంది బాధిత కుటుంబాలకు సుమారు 51 లక్షల 78 వేల 655 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో నియోజకవర్గంలోని మండల నాయకులు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో బాధితులకు పంపిణీ చేశారు. వింజమూరు మండలం శంఖవరం గ్రామానికి చెందిన ఆలపాటి శ్రీలతకు సీఎం సహాయనిధి నుండి 12 లక్షల 82 వేల 120 రూపాయలు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు భూమిరెడి నరసింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అందని వైద్యానికి అనారోగ్య బాధితులు, కార్పొరేట్ వైద్యశాలలో వైద్యం పొంది అత్యధికంగా ఖర్చు చేసుకొని, ఆర్థికంగా చిన్న భిన్నం అవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం సహాయనిధి వారి కుటుంబాలకు భరోసాను కల్పిస్తుందని తెలిపారు. మునుపెన్నడు లేని విధంగా పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికే సుమారు రెండు కోట్ల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజల ఆదరాభిమానాలను ప్రభుత్వం చూరగొంటుందని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే సురేష్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, దుత్తలూరు మండల కన్వీనర్, వెంకటరత్నం, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులునాయుడు, యారవ క్రిష్ణయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి, పాములపాటి మాల్యాద్రి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసుల యాదవ్, చేబ్రోలు వసంతరావు,దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి,శనివరపు నాగిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం కార్యదర్శి కటకం ప్రసన్న కుమార్, భూమిరెడ్డి నరసింహారెడ్డి, చిలకల వెంకటరెడ్డి, బాధిత కుటుంబాలు బాధితులు, ఇతర నాయకులు, అభిమానులుఉన్నారు.

## సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌గా డాక్టర్ వెంకటాచలపతి గౌడ్



**కోవూరు , ఆగష్టు 14 ప్రభాతవార్త** : కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్‌గా సీనియర్ వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని విభాగాల్లో రోగులకు మెరుగైన సేవలు అందించేలా వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

## రియాజ్‌ను సన్మానించిన మున్వర్‌బాషా



**కోవూరు , ఆగష్టు 14 ప్రభాతవార్త :** ఒంగోలు ఉడా ఛైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్‌ను ఒంగోలులోని ఆయన కార్యాలయంలో గురువారం నెల్లూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వర్‌బాషా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా మున్వర్‌బాషా ఆకాంక్షించారు.

## రాఘవలో ముందస్తు జన్మాష్టమి వేడుకలు



కోవూరు , ఆగష్టు 14 ప్రభాతవార్త : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న శ్రీ రాఘవ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం శ్రీ కృష్ణాష్టమి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారుతి కుమార్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని చిన్నారులకు శ్రీ కృష్ణుడు, రుక్మిణి వేషధారణలో చేపట్టిన పలు నృత్య రూపకాలు అందరినీ అలరింపజేశాయి. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సీనియర్ టీడీపీ నేతను పరామర్శించిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు , ఆగష్టు 14 ప్రభాతవార్త** : కోవూరు మండలం నేతాజీనగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు గంగవరపు రవిచంద్ర ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ మేరకు గురువారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రవిచంద్ర ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, జహంగీర్, హరి, రమేష్ యాదవ్, శ్రీనివాస నాయుడు, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ అవార్డుకు ఎంపికైన ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి



కోవూరు , ఆగష్టు 14 ప్రభాతవార్త : ఏపీఎస్‌పీడీసీఎల్ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ట్రాన్స్‌కో రూరల్ ఏరియాల్లో ప్రజల్లో అవగాహన కల్పించి ఎక్కువశాతం మంది ఈ పథకంలో లబ్దిదారులుగా చేరేలా చొరవ చూపిన కోవూరు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరిని తిరుపతిలో శుక్రవారం జరిగే వేడుకల్లో ఉత్తమ ప్రతిభా అవార్డును ఏపీఎస్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా రమేష్ చౌదరి మాట్లాడుతూ తమ డివిజన్‌లోని ట్రాన్స్‌కో డీఈలు, ఏఈలు ఇతర సిబ్బంది ప్రత్యేకంగా చొరవ తీసుకుని గ్రామాల్లో పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించి వారిని ఈ పథకంలో చేరేలా చొరవ తీసుకున్నారన్నారు. తనకు ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఉన్నతాధికారులకు సహచర ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## మృతిచెందిన హిమశ్రీ కుటుంబనికి న్యాయం చేయాలి

**కావలి, ఆగష్టు14,ప్రభాతవార్త ః** ఈనెల 10వతేదీన నెల్లూరు అన్నమయ్య సర్కిల్ సమీపంలోవున్న ఆర్ఎన్ఆర్ ప్రవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న హిమశ్రీ అనే విద్యార్ధిని మృతిపై విచారణ జరిపి యాజమాన్యాన్ని శిక్షించాలని వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నాయకులపై లాటిచార్జ్ చేయడాన్ని కావలి ఎస్ఎఫ్ఐ కమిటి గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగ ఖండించారు.ఈసందర్భంగ ఎస్ఎఫ్ఐ కమిటి సభ్యులు మాట్లాడారు.ఈమధ్యకాలంలో అనేక ఘటనలు ఇటువంటివి జరిగాయని వాటిపై విచారణ జరుపకుండ న్యాయం చేయండని అడిగిన ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నాయకులపై అక్రమకేసులు,లాటిచార్జ్ చేయడాన్ని ఎంతవరకు సరైందని కావలి ఎస్ఎఫ్ఐ ప్రాంతీయ విద్యార్ధులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఇప్పటికైన ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండ భాదిత కుటుంభానికి న్యాయంచేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటి సభ్యులు మణికుమార్,రాకేష్,దినోష్,జ్యోష్న మోఘశ్రీ జ్యోతి,ప్రియాంక,భార్గవ్‌రామ్,శ్రీనాద్‌పాల్గొన్నారు.

## పడమటి కండ్రిక రహదారి మరమ్మత్తుల పనులు ప్రారంభం



**చేజర్ల ఆగష్టు 14 ప్రభాతవార్త** మండలం పడమటి కండ్రిక వద్ద రహదారి మరమ్మత్తు పనులు గురువారం ఆర్అండ్‌బి అధికారులు మర మ్మత్తులు చేపట్టారు. పడమటి కండ్రిక వద్ద రహదారి బాగా దెబ్బతిని కుండి పోవడంతో ఇటీవల ప్రమాదాలు చోటు చేసుకున్న విషయాన్ని బారత్‌మహాసేన అధ్యక్షులు జువ్విగుంట బాబు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడంతో మంగళవారం ప్రభాతవార్త కథనం ప్రచురిం చడంతో స్పందించిన ఆర్ అండ్‌బి అధికారులు గురువారం రహదారికి మర మ్మత్తులు చేపట్టారు.దీంతో వాహనదారులు, హర్షం వ్యక్తం చేశారు.

## ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలి





**కోవూరు, ఆగష్టు 14 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగ వరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల అను బంధ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మనస్థత్వ శాస్త్ర నిపుణులు కరిముద్దుల నరసింహారెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఇతర విద్యార్థులతో పరస్పర అవగాహన చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల కార్యదర్శి ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను ప్రతి విద్యార్థి పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకుని అధ్యాపకులు చెప్పిన అంశాలను అమలు చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ దేశ పారిశ్రామిక రంగంలో పాలిటెక్నిక్ మరియు ఇంజనీరింగ్ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్, అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్ , పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ఎం. మహేంద్రబాబులు పలు సూచనలు చేశారు.విద్యార్థులు చేపట్టిన పలునృత్య రూపకాలు సభనుఅలరిం పజేశాయి.మనస్థత్వ శాస్త్ర నిపుణులు నరసిం హారెడ్డిని ఘనంగా సత్కరించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT L.B. NAGAR
O.S.No. 472 OF 2025
BETWEEN:
Mrs. Rachapudi Lakshmi Padmaja, D/o Rachapudi Jagannadha Rao, ...Plaintiff
AND
Darla Naveenu S/o Venkateshwarlu, ...Defendant
NOTICE
TO,
Darla Naveenu S/o Venkateshwarlu, Aged about 36 yrs. Occ: Business, R/o 4-81, Lakshmipuram, Lebur Bit-I, Indukurpet, Nellore, AP-520235.
Please take notice that the above named plaintiff have filed a Suit for Eviction and arrears of rent Vide O.S. No. 472 of 2025, against you the said suit is posted to 25-08-2025 for your appearance, hence, you are hereby directed to appear before the Hon'ble Principal Junior Civil Judge, Medchal Malkajgiri District, At L.B. Nagar on 25-08-2025 at 10:30 AM, either in person or through your counsel. Failing which order will be passed on your absence.
(BY ORDER OF THE COURT)
M/s Vennamraj Venkateshwar Rao, Vennamraj Vijay Kumar & Vennamraj Pranay Kumar
Advocates
OFFICE: 110 & 111, 1ST FLOOR, JADE ARCADE COMPLEX, M.G. ROAD, PARADISE CIRCLE, SECUNDERBAD-500003.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, ఆగష్టు14,ప్రభాతవార్తః**కావలి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్‌నాయకుడు,ఎంఎస్ఆర్ డిగ్రి కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్‌చౌదరి,శ్రీదేవిచౌదరి దంపతుల కుమార్తె అఖిలరాజ్ నిశ్చితార్ధ వేడుక కార్యక్రమం పట్టణంలోని గాయత్రినగర్‌లోని ఎస్ఎంకె కళ్యాణ మండపంలో గురువారం జరిగింది.ఈకా ర్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించా రు.ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారా యణరెడ్డి,ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,మాగుంట శ్రీనివాసులరెడ్డి,బీదా మస్తాన్‌రావు పలువురు ఎంఎల్ఎలు,అధికారులు,కూటమిపార్టి నేతలు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కావలి,ఆగష్టు14,ప్రభాతవార్తః కావలి గాయత్రి నగర్‌లోని భాష్యంస్కూల్లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.చిన్నారులు గోపికలు,శ్రీకృష్ణుని వేషధారణ,ఆటపాటలు అందరిని అలరించి ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగ చిన్నారులు ఉట్టికొట్టారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి రాజేష్‌సింగ్,ప్రధానోపాధ్యాయురాలు మానస,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్దులు వారి తల్లి,దండ్రులు సిబ్బంద తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యదినోత్సవ ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు



**కావలి. ఆగష్టు14, ప్రభాతవార్తః**కావలి పట్టణంలోని పాతూరు పురపాలకసంఘ ఉన్నతపాఠశాలకు చెందిన ఎన్‌సిసి క్యాండెట్స్ గురువారం కావలి పురవీధులలో బోలో భారత్‌మాతాకిజై.జైజవాన్ జైకిసాన్,స్వాతంత్ర్య సమరయోధులార జోహార్ అంటు పలు నినాదాలతో జాతీయ జండాలన చేబూని భారీ ర్యాలీ నిర్వహించా రు.ర్యాలీ ముగింపు కార్యాక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత ఎన్‌సిపి కాండెట్స్ నుద్దేశించి మాట్లాడారు.మీరు నిర్వహించిన ఈర్యాలీవల్ల పట్టణప్రజల్లో దేశంపట్ల అవగాహన,చైతన్య,దేశభక్తి పెంపొందుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.ఎన్‌సిసి అధికారి మస్తాన్‌వలి మాట్లాడారు.దేశ ప్రజలలో జాతీయ భావాలను మరింత పెంపొందించుట,భద్రతా బలగాల శౌర్యాన్ని దేశప్రజలకు తెలియజేయుట ఈర్యాలీ యొ క్క ముఖ్యఉద్దేశ్యమని తెలియ జేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయాలత,శ్రీ దేవి,లక్ష్మీ పావన,రోహిణి, ఎన్‌సిసి క్యాండెట్స్ పాల్గొన్నారు.

## సొసైటి చైర్మెన్‌గ ప్రమాణ స్వీకారం చేసిన గుర్రం గోపి




**వరికుంటపాడు, ఆగష్టు14, ప్రభాతవార్త** ఃవరికుంటపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార సొసైటి చైర్మెన్‌గ గుర్రం గోపి,డైరెక్టర్‌లగ మానం కొండల్‌రావు,మేడిద వెంకటేశ్వర్లు గురువారం అట్టహాసంగ ప్రమాణస్వీకారం చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగ తెలుగుదేశంపార్టి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు హాజరై చైర్మెన్ గుర్రం గోపి,డైరెక్టర్‌లు కొండల్‌రావు ,వెంకటేశ్వర్లును ఘనంగాసన్మానించారు.ముందుగ సొసైటి కార్యాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించి అనంతరం తెలుగుదేశ,జనసేన నాయకులు కార్యకర్తల చప్పట్ల మోతలమధ్య సొసైటి చైర్మెన్‌గ గుర్రం గోపి ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం డైరెక్టర్‌లచే సొసైటి అధికారి రత్తయ్య ప్రమాణస్వీకారం చేయించారు.ఈసమావేశంలో మండల టిడిపి కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు మాట్లాడుతు పార్టీని నమ్ముకొని పార్టీ అభివృద్ధికి కృషిచేసిన గుర్రం గోపిని సొసైటి అధ్యక్షుడిగ ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఎంపిక చేయడం ఆనందదాయకమన్నారు.నిభద్దతతో పార్టీకోసం పనిచేస్తే పదవులు అవంతట అవే వస్తాయని అందుకు నిదర్శనం నేటి సొసైటి అధ్యక్ష,డైరెక్టర్‌లేనని కొనియాడారు.ఈకమిటి అధ్వర్యంలో రైతన్నలకు మరింత మెరుగైన సేవలు అందాలని ఆకాంక్షిం చారు.ఈసందర్బంగ సొసైటి నూతన అధ్యక్షుడు గుర్రం గోపి మాట్లాడుతు నిత్యం రైతులకు అందు బాటులోవుండి సొసైటిద్వార మెరుగైనసేవలంది స్తామన్నారు.తనకు పదవి రావడానికిక కృషిచేసిన ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కుమండల కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావులకు కృతగ్నతలు తెలిపారు.అనంతరం చైర్మెన్ డైరెక్టర్‌లను నాయకులు శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో జటిపిటిసి రావెళ్ళ నాగేంద్ర,టిడిపి మండల ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్, మాజి మండల కన్వీనర్ చంద్రా వెంక య్య,తెలుగుయువత అధ్యక్షుడు మజ్జే లక్ష్మీ నారాయణ,వైస్ ఎంపిపి దేవనబోయిన మధు,నాయకులు కామే పల్లి శ్రీనివాసులు,పొదా మాధవరా వు,జనసేన మండలాధ్యక్షుడు రసూల్‌ఫఠాన్,నేతలు ఆంతో ని,వెంకటయ్య,గంగవరపు పుల్లయ్య నాయుడు,నాదేండ్ల రాజేంద్ర,వడ్లమూడి నాగేంద్ర నూనె ప్రసాద్,వెంగయ్య,వివిద గ్రామాల సర్పచ్‌లు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సూచనలతో విద్యుత్ లైట్లు ఏర్పాటు

**- గువ్వల కృష్ణారెడ్డి**



**వింజమూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త** వింజమూరులోని సామాజిక వైద్యశాలకు జాతీయ రహదారి నుండి వైద్యశాల వరకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు వింజ మూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి తన సొంత నిధు లను వెచ్చించి విద్యుత్ స్తంభాలు, లైట్లను ఏర్పాటు చేశారు. గత కొంత కాలంగా జాతీ య రహదారి నుండి ఈ మార్గంలో ప్రభుత్వ వైద్య శాలకు వెళ్లాలంటే రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ కి ప్రజలు సమస్యను వివరించడంతో వెంటనే ఆయన స్పందించి వింజమూరు మండలం సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి ద్వారా విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సమస్య పరిష్కారం కావడంతో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.










## వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ దంపతుల్ని సన్మానించిన టిడిపి నాయకులు



**బుచ్చి ఆగష్టు 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని వవ్వేరు బ్యాంకు చైర్మన్‌గా నూతనంగా ఎంపికైన దొడ్ల విజయలక్ష్మిని, హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండ రామిరెడ్డిని టిడిపినాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. దొడ్ల విజయలక్ష్మి ,కోదండరామిరెడ్డికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు సర్దార్, రఫీ,సురేష్, బుజ్జియ్య, రవి తదితరులు పాల్గోన్నారు.







## ఘనంగా రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకలు




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 14, ప్రభాతవార్త** కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రవీంద్రభారతి నవాబ్ పేట్ హైస్కూల్ బ్రాంచ్ నందు కృష్ణాష్టమి ముందస్తుగా వేడుకలు జరుపు కోవడం జరిగింది. అందులో భాగంగా పిల్లలందరూ రకరకాల సంప్రదాయ దుస్తువులతో కృష్ణుడు, గోపికల వేష ధారణతో రావడం జరిగింది. మా ఉపాధ్యా యులందరూ పిల్లలతో కోలాటాలు, కృష్ణని యొక్క శ్లోకాలు క్రిష్ణుని పాటలతో ఈ కార్యక్రమాన్ని జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌ఛార్జీ డీన్‌పి. శ్రీనివాసులరెడ్డి ప్రిన్సిపాల్ వి. నిరుపమ, అకడమిక్ ఇన్‌ఛార్జీ రేష్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరు పాల్గోని ఘనంగా నిర్వహించారు.







## శ్రీ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**బుచ్చి ఆగష్టు 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి శ్రీకృష్ణుడి



విగ్రహానికి పూజలు నిర్వ హించి టెంకా య కొట్టారు. అనంతరం చిన్ని కృ ష్ణుడు వేషదారణవేసు కు న్నా చిన్నారు లు,గో పికల వేషం వేసుకున్న చి న్నారులు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. ఈ సంద ర్భంగా కంస్పాం డెంట్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతు శ్రీకృష్ణుడు జన్మంచిన రోజునే శ్రీకృష్ణజన్మాష్ట మిగా ,గోకులాష్టమిగా పిలుస్తారని ఆయన తెలిపారు. కృష్ణాష్టమి శ్రావణ మాసంలో వస్తుందని ఆయన తెలిపారు. కృష్ణాష్టమిని అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహిస్తే సకల శుభాలు జరుగుతాయని ఆయన విద్యార్థులకు సూచించారు. తమ పాఠశాలలో ప్రతి పండుగను ఎంతో ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. శ్రీకృష్ణుడికి అటుకులు ఆయనకు ఎంతో ప్రితిపాత్రమైనవని ప్రసాదంగా అటుకులు పంచిపెట్టారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అంకిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హన్విత, సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## వశిష్టలో ముందస్తు జన్మాష్టమి వేడుకలు



**కోవూరు , ఆగస్టు 14 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న వశిష్ట ఆంగ్ల మాద్యమ పాఠశాలలో గురువారం ముందస్తు జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులు శ్రీ కృష్ణుడు, రుక్మిణి, సత్యభామ వేషాలు కట్టి చేపట్టిన నృత్యాలు ప్రతి ఒక్కరినీ అలరింపజేశాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె. రాధికారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన చిన్నారుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## 30 సంవత్సర కల నెరవేరింది

### జెండాదిబ్బ ప్రజల హర్షం



**సంగం ఆగష్టు 14 ప్రభాతవార్త** గత 30 సంవత్సరాల నుండి జెండాదిబ్బ,అరవపాళెం దండు బాట పోవుటకు చాలా ఇబ్బంది కంగా ఉన్నిందని దేవాదాయశాఖ మంత్రి చొరవతో ఆరోడ్డుకి నిధులు మంజూరు అయ్యాయయని టిడిపి నాయకులు నెల్లూరు పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఆనంకి ధన్యవాదాలు తెలిపారు. గురువారం రోడ్డును పంచాయితీ రాజ్ స్పెషల్ ఏఇ మల్లికార్జున పరిశీలించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పర్వతా వెంకటరత్నం, నెల్లూరు పెంచలయ్య, మండల తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మండల బిసిసెల్ అద్యక్షులు కందుకూరి నాగరాజు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ నెల్లూరు చిన్న,గ్రామ కార్యనిర్వహణ అధికారి కడియంపాటి మాదవ, మండల ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరు కిషోర్, మండల మైనార్టీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సయ్యద్ సన్నావుల్లా, గ్రామ ఎస్‌సిసెల్ అద్యక్షులు తోర సీనయ్య, మాచవరం చైతన్య, పాకం రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## రోడ్డు ఆక్రమణలను గుర్తించి తొలగించండి - కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 14,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లను ఆక్రమిస్తూ నిర్మిస్తున్న కట్టడాలను అన్ని డివిజన్లలో గుర్తించి, సంబంధిత నోటీసులను జారీ చేసి వాటిని తొలగించాలని కమిషనర్ వై.ఓ నందన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ స్థానిక మద్రాసు బస్టాండ్ కూడలి నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఆచారి వీధి పరిసర ప్రాంతాలలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆచారి వీధి రోడ్డును ఆక్రమిస్తూ ఇరుపక్కల ఉన్న ఆక్రమణలను, వ్యాపారాలను కమిషనర్ గమనించి, సంబంధిత వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నోటీసులు జారీ చేసి వెంటనే ఆక్ర మణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన రోడ్డు మార్జిన్ ప్రతి ఒక్కరు గుర్తించేలా మార్కింగ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక అయ్యప్పగుడి కల్లూరుపల్లి రోడ్డులో జరుగుతున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. అనంతరం రామలింగాపురం అండర్ బ్రిడ్జి సమీపంలోని ఎమ్.ఎస్ ఫ్రూట్ షాపు రోడ్డు మార్జిన్ పరిధిని దాటి విక్రయాలు జరుగుతుండటం కమిషనర్ గమనించి, షాపు నిర్వాహకులకు పదివేల రూపాయల జరిమానా విధించారు. నిర్దేశించిన పరిధి మేరకే వ్యాపారాలు జరుపుకోవాలని, రోడ్డు ఆక్రమణలను సహించబోమని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, సర్వేయర్, ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం ప్రత్యేకత- మెడికవర్ హాస్పిటల్ రూ.1947కే పూర్తి ఆరోగ్య పరీక్షలు




**నెల్లూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త -వైద్యం** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఒక ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజీని అందిస్తోంది. వందే మాతరం హెల్త్ చెకప్ ప్యాకేజీ పేరు తో అందుబాటులోకి వచ్చిన ఈ ప్యా కేజీ ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని తక్కువ ఖర్చుతో సమగ్రంగా పరీక్షిం చుకునే అవకాశం కల్పిస్తోంది. కేవ లం రూ.1947 చెల్లించి ఈ ప్యాకేజీని పొందవచ్చు. ఈ ప్యాకేజీలో కింద పేర్కొన్న ముఖ్యమైన పరీక్షలు, కన్సల్టేషన్లు అందుబాటులో ఉంటాయి.

**పరీక్షలు: కంప్లీట్ బ్లడ్ పిక్చర్:** దీనిలో హిమోగ్లోబిన్, ఆర్‌బీసీ కౌంట్, హెమటోక్రిట్, ఎంసీవీ ఎంసీహెచ్, ఆర్‌డీడబ్ల్యూ-సీవీ, ప్లేట్‌లెట్ కౌంట్, ఎంపీవీ, డబ్ల్యూబీసీ కౌంట్, డిఫరెన్షియల్ కౌంట్(న్యూట్రోఫిల్, లింఫోసైట్, మోనోసైట్, ఇఫినోఫిల్, బాసోఫిల్), పెరిఫరల్ స్మియర్ ఉంటాయి.

కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్: ఫిజికల్ ఎగ్జామినేషన్(కలర్ అండ్ క్లారిటీ), కెమికల్ ఎగ్జామినేషన్(పీహెచ్, స్పెసిఫిక్ గ్రావిటీ, గ్లూకోజ్, ప్రోటీన్, బిలిరుబిన్, కీటోన్ బాడీస్), బ్లడ్, ల్యూకోసైట్స్, యూరోబిలినోజెన్, నైట్రోట్), మైక్రోస్కోపిక్ ఎగ్జామినేషన్(పస్ సెల్స్, ఏపిథీలియల్ సెల్స్, ఆర్‌బీసీ, కాస్ట్స్, క్రిస్టల్స్) ఉంటాయి.

**ఫాస్టింగ్ బ్లడ్ షుగర్:** లిపిడ్ ప్రొఫైల్: టోటల్ కొలెస్ట్రాల్, హెచ్‌డీఎల్ కొలెస్ట్రాల్, ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, వీఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, టోటల్ సీహెచ్ ఓఎల్/ హెచ్‌డీఎల్ నిష్పత్తి, ట్రైగ్లిసరైడ్స్ ఉంటాయి. లివర్ ఫంక్షన్ టెస్ట్(ఎల్ఎఫ్టఈ), అలనైన్ అమైనోట్రాన్స్‌ఫెరేస్ (ఏఎల్‌టీ/ఎస్‌జీపీటీ), అస్పార్టేట్ అమైనోట్రాన్స్‌ఫెరేస్, టోటల్ బిలిరుబిన్ ఉంటాయి. ఈ ప్యాకేజీ ఆఫర్ ఆగష్టు 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. పూర్తి వివరాల కోసం 04068334455 నంబరుకు సంప్రదించవచ్చు. ఆరోగ్యకరమైన భారతదేశం కోసం మెడికవర్ హాస్పిటల్స్ ఎల్లప్పుడూ మీతో ఉంటుంది.

## జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక..



**- అన్నిశాఖల అధికారుల అప్రమత్తంగా ఉండాలి**
**- జాయింట్ కలెక్టర్ కార్తీక్**
**- 1077 7995576699, 0861 2331261 కంట్రోల్ రూం నెంబర్లు**

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 14, ప్రభాతవార్త** భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిశాఖల అధికారుల అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం వుందని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ ఎటువంటి పరిస్థితికైనా ఎదుర్కొ నేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రధానంగా గతంలో ఏయే ప్రాంతాలు వర్ష ముంపునకు గురయ్యాయో, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ ప్రాంతాల వివరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. చేపల వేటకు వెళ్లకుండా మత్స్యకారులను అప్రమత్తం చేయాలని మత్స్యశాఖ జేడీకి సూచించారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ తీగలు, స్తంభాలను పరిశీలించుకుని, ఎక్కడైనా మరమ్మతులకు గురై వుంటే వెంటనే సత్వర చర్యలు తీసుకో వాలన్నారు. గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు అన్ని మందులను సిద్ధంగా వుంచుకోవాలని సూచించారు. పోలీసు, రెవెన్యూశాఖల అధికారులు అప్రమత్తంగా వుండాలన్నారు.

ఏవైనా ఇబ్బందులుంటే జిల్లా కేంద్రంలో 1077/ 7995576 69 9,0861 2331261 కంట్రోల్ రూం నెంబర్లను, డివిజన్, మండల కేంద్రాల్లోని కాల్ సెంటర్లు, స్థానిక సచివాలయాల్లో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌వో హుస్సేన్ సాహెబ్, జడ్పీ సిఇవో మోహన్‌రావు, మత్స్యశాఖ జెడి శాంతి, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టు ఎస్ఈలు దేశ్‌నాయక్, వెంకటరమణారెడ్డి,రాధాకృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారిసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## రామలింగాపురం అండర్ బ్రిడ్జి రహదారి నేటి నుండి నిలిపివేత

**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 14,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక రామలింగాపురం అండర్ బ్రిడ్జి రహదారి నిర్మాణ పనుల నిమిత్తం 45 రోజులపాటు ఆ మార్గాన్ని మూసివేస్తున్నారని, ప్రజలంతా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు సాగించి అభివృద్ధి పనులకు సహకరించాలని కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్ అండ్ బి విభాగం ఆధ్వర్యంలో 59 లక్షల రూపాయలతో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారని, శుక్రవారం నాటి నుంచి ప్రారంభించనున్న నిర్మాణ పనులను సెప్టెంబర్ నెల ఆఖరికి పూర్తి చేస్తారని తెలిపారు.